# PRTU-GUNTUR

## సాధారణ భవిష్యనిధి నుండి అప్పులు తీసుకొను విధానం:

సాధారణ భవిష్యనిధిలో నిల్వయున్న మొత్తము నుండి రెండురకాలుగా అప్పులు తీసుకొనవచ్చును. అవి ఎ) తాత్కాలిక అడ్వాన్సులు-ఇవి తిరిగి చెల్లించవలసిన అప్పుగా పరిగణించబడును. బి) తిరిగి చెల్లించనవసరంలేని అడ్వాన్సులు.

**ఎ) తిరిగి చెల్లించవలసిన అడ్వాన్సులు** : జి.పి.ఎఫ్. 14(1)ప్రకారం 10 రకాలుగా అప్పు మంజూరు అవుతుంది. ఇది సాధారణంగా 3 నెలల జీతం లేక మొత్తం మిగులులో సగభాగం. ఏది తక్కువ అయితే అది మంజూరు చేస్తారు. కానీ, అసాధారణ సందర్భాలలో మాత్రం మంజూరుచేయు అధికారి విచక్షణకు లోబడి 3/4 మొత్తం మిగులును మంజూరు చేస్తారు.

1) రూలు 14(1) (ఎ) (i) ప్రకారం చందాదారునికిగాని, తన కుటుంబసభ్యులకు దీర్ఘవ్యాధులకు నయం చేయు సందర్భంలో.

2) రూలు 14(1) (ఎ) (ii) ఇతరదేశాలలో ఉన్నతవిద్య కొరకు, (ii) (ఎ) ఇతరదేశాలలో సాధారణ, సాంకేతిక, వైద్యవిద్య, (ii) (బి) దేశంలోని ఇతర ప్రాంతాలలో చదువు కొరకు.

3) రూలు 14(1) (ఎ) (iii) మతపరమైన, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించు నిమిత్తం.

4) రూలు 14(1) (ఎ) (iV) న్యాయసంబంధ ఖర్చులకు, తన విధినిర్వహణలో భాగంగా ప్రభుత్వేతర సంస్థలతో న్యాయపరమైన ఖర్చులకు.

5) రూలు 14(1) (ఎ) (V) ప్రభుత్వపరంగా ఏర్పడిన న్యాయవివాదాలు ఎదుర్కొనుటకు.

6) రూలు 14(1) (ఎ) (Vi) ఇల్లు నిర్మాణం, కొనుట, ఆ నిమిత్తం అయిన అప్పులు తీర్చు నిమిత్తం, ఇంటి మరమ్మత్తులకు.

7) రూలు 14(1) (ఎ) (Vii) ఇంటిస్థలం మాత్రమే కొనుటకు, లేక ఆ సంబంధమైన అప్పు తీర్చుటకు.

8) రూలు 14(1) (ఎ) (Viii) పై నిబంధన క్రింద కొన్న ఇంటి స్థలంలో ఇల్లు నిర్మాణం నిమిత్తం.

9) రూలు 14(1) (ఎ) (iX) పదవీ విరమణ చేయుటకు ఆరునెలలు ముందుగా పొలంగాని, వ్యాపార, వాణిజ్యపరమైన స్థలం కాని కొనుటకు.

10) రూలు 14(1) (ఎ) (X) మోటారుసైకిలు కొనుగోలు నిమిత్తం.

**మంజూరైన అప్పులకు తిరిగి చెల్లించే కిస్తీలు** : సాధారణ కారణాలపై తీసుకున్న అప్పుకు 12-24 వాయిదాలలోను, ప్రత్యేక కారణాలతో తీసుకున్న అప్పుకు రూలు (15) (ఎ) ననుసరించి 24-36 వాయిదాలలో తిరిగి చెల్లించాలి. అయితే ఒకసారి తీసుకున్న అప్పు పూర్తిగా తీరకుండా, మరలా అప్పుకు పాతలోనులో మిగులు మొత్తం + కొత్తగా తీసుకున్న మొత్తాన్ని కలిపి రూలు 14(3) ప్రకారం నెలవాయిదా కిస్తును నిర్ణయిస్తారు.

**బి) తిరిగి చెల్లించనవసరంలేని అడ్వాన్సులు(పార్టుఫైనల్)** : సాధారణ భవిష్యనిధిలో నిల్వయున్న మొత్తము నుండి కొంత శాశ్వతంగా క్రింది కారణాలపై తీసుకొనవచ్చును. వీటిని తిరిగి చెల్లించనవసరంలేదు.

1) ఎ) రూలు 15((ఎ) (i) ప్రకారం 20 సంవత్సరాలు సర్వీసు నిండిన మరియు 10 సం౹౹ లోపు ఉద్యోగ విరమణ చేయువారికి, 3 నెలల పే గాని, 1/2 బ్యాలన్సు మొత్తంగాని లేక ప్రత్యేక పరిస్థితిలో 10 నెలల బేసిక్‌పే వరకు మంజూరు చేస్తారు. దీనికి విద్యాపరమైన ఉన్నతకోర్సులు చదువుకొనుటకు, అందు నిమిత్తం ప్రయాణఖర్చుల కొరకు మంజూరుచేయబడుతుంది.

బి) రూలు 15((ఎ) (i) (బి) ప్రకారం పెళ్ళి, ఇతర కుటుంబపరమైన కార్యములు నిర్వహించుటకు కూడా ఈవిధమైన పార్టుఫైనల్ అడ్వాన్సు మంజూరుచేస్తారు.

సి) రూలు 15((ఎ) (i) (సి) ఆరోగ్య కారణాలపైన కూడా ఈ విధమైన పార్ట్‌ఫైనల్ అడ్వాన్సు 3/4 భాగం వరకూ మంజూరుచేస్తారు.

2) రూలు 15(ఎ)(2) ప్రకారంఇల్లు కట్టుకోవటానికి, ఇంటి మరమ్మత్తులకు 15 సం౹౹ల సర్వీసు నిండి, ఇంటి పునర్నిర్మాణాలకు పదవీవిరమణకు ముందు 10సం౹౹ల సర్వీసు మిగిలి ఉన్నవారికి, అన్ని అనుమతులతో కూడిన ఇంటికి సంబంధించిన నకళ్ళు ఉన్నప్పుడు, 3/4 భాగం జి.పి.ఎఫ్. మొత్తంలో మంజూరుచేస్తారు.

ఈవిధంగా మంజూరైన మొత్తాన్ని 6 నెలలలోపుగా ఉపయోగించవలెను.

3) రూలు 15(4) ననుసరించి వ్యవసాయభూమి కొనుక్కోవటానికి వాణిజ్యపరమైన షాపులు కొనుటకు కూడా పార్ట్‌ఫైనల్ అడ్వాన్సు, 1/2 భాగంగాని లేక 6 నెలల పే గాని మంజూరు చేస్తారు.

4) రూలు 15(i) ప్రకారం మోటారుసైకిలు కొనుక్కోవటానికి 28 సం౹౹ల నిండిన సర్వీసు ఉండి, పదవీ విరమణకు ముందు 3 సం౹౹ల సర్వీసు ఉన్నవారికి, 12,000 మొత్తంగా గాని, జి.పి.ఎఫ్. మొత్తంలో సగభాగం గాని, మొత్తం మోటార్‌సైకిల్ రేటు గాని ఏది తక్కువ అయితే అది మంజూరు చేస్తారు.

నోటు :- తాత్కాలిక అడ్వాన్సుగాని, పార్ట్‌ఫైనల్ గాని ఒక ఆర్థికసంవత్సరంలో రెండుసార్లకు మించరాదు. మరియు ఒక అడ్వాన్సుకు మరొక అడ్వాన్సుకు మధ్య ఆరు నెలల వ్యవధి తప్పక ఉండాలి.

**బూస్టర్ స్కీం :-**

రూలు 30(ఎ) ప్రకారం జి.పి.ఎఫ్. చందాదారుడు ఆకస్మికంగా మరణించిన సందర్భంలో అదనపు ప్రయోజనంగా మరణానికి 3 సం౹౹ల ముందు తన ఖాతాలో గెజిటెడ్‌వారికి రూ. 8000/-బాలెన్సు, నాన్ గజిటెడ్‌వారికి రూ. 6000/-, లాస్ట్‌గ్రేడ్‌వారికి రూ. 2000/- తప్పక వుండాలి. అలాంటివారికి జి.ఓ.ఎం.ఎస్. నెం. 425 ఫైనాన్స్ & ప్లానింగ్ శాఖ, తేది 28-9-1976, జి.ఓ.ఎం.ఎస్. నెం. ఫై(పెన్షన్) శాఖ, తేది 29-1-2003 ప్రకారం సరాసరి నెల విలువకు రెండింతలు మొత్తం రూ. 20,000/- మించకుండా చెల్లిస్తారు.

PRTU

**సాధారణ భవిష్యనిధి మంజూరు చేయు అధికారం :-**

జీ.ఓ.ఎం.ఎస్.నెం. 42, ఫైనాన్స్ (పెన్షన్-౹౹) శాఖ, తేది 29-1-2003 ప్రకారం

**ఎ) జిల్లా స్థాయి కార్యాలయాలలో** : ఎన్జీవోలు అందరికీ డ్రాయింగ్ అధికారి మంజూరుచేయవచ్చును. అయితే డ్రాయింగ్ అధికారి గజిటెడ్ కానిచో తరువాత ఉన్న గెజిటెడ్ అధికారి మంజూరుచేస్తారు. అయితే ఒకరి కంటే ఎక్కువ గెజిటెడ్ అధికార్లు ఉనన్నచో ఆ కార్యాలయపు అధికారి, ఇతర గెజిటెడ్ అధికారులందరికీ మంజూరుచేస్తారు.

**బి) ఉపాధ్యాయులకు** : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులకు ఉపవిద్యాశాఖాధికారి జి.ఓ.యం.యస్. నెం. 40 విద్య, తేది 7-5-2002 ప్రకారము ఈ అప్పులను మంజూరుచేసి ట్రెజరీల ద్వారా సదరు సొమ్మును డ్రా చేస్తారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సదరు అప్పులను జి.ఓ.యం.యస్. నెం. 447 ప.రా. తేది 28-11-2013 ప్రకారము మంజూరుచేసి, మంజూరు ఉత్తర్వులను ఫారం 40-ఎతో పాటు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి పంపి సదరు సొమ్మును డ్రా చేసి సంబంధిత ఉపాధ్యాయుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయమని కోరతారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి వారి దరఖాస్తులపై జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఈ అప్పులను మంజూరు చేస్తారు.

అభినందనలతో.......... సి.వి.యస్. మణి,